



తెలంగాణ ప్రభుత్వము





# రైతు బంధు పథకం - నల్లగొండ జిల్లా

## చెక్కులు మరియు పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ కార్యక్రమము

- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావము తరువాత భూ వాస్తవ పరిస్థితులను ప్రతిబింబింప చేసే గ్రామ రెవిన్యూ రికార్డులను తయారు చేసేలక్ష్యముతో రెవిన్యూ రికార్డుల నవీకరణ మరియు శుద్ధీకరణ అనే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది.
- దీనిలో భాగంగా జిల్లా రెవిన్యూ యంత్రాంగమంతా గత (9) నెలలుగా గ్రామ సభలు నిర్వహించి 4,38,807 ఖాతాదారులను పట్టాదారు పాసుపుస్తకముల జారీకి అర్హులుగా గుర్తించి, వారి యొక్క ఆధార్ కార్డుల లభ్యతను బట్టి 3,74,766 ఖాతాదారుల వివరాలను పట్టాదారు పాసు పుస్తకముల ముద్రణకు పంపనైనది.
- రికార్డుల ప్రక్షాళనతో ప్రారంభమై, తదుపరి రాష్ట్ర రైతాంగాన్ని పటిష్టపరిచే సంకల్పముతో రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని రైతుకు పెట్టుబడి మద్దతు కల్పించే సంకల్పంతో రూపొందించనైనది.
- ఈ పథకాన్ని 2018 ఖరీఫ్ కాలం నుండి అమలుపరచడానికి నిర్ణయించనైనది.
- ఈ పథకంలో ఒక రైతుకు ఎకరానికి రూ. 4000/- రూపాయలను, ఒక పంట కాలానికి పెట్టుబడి సహాయంగా అందించడం జరుగుతుంది. దీనితో పాటు నూతనంగా (17) రకాల భద్రతా ప్రమాణాలతో రూపొందించబడిన నూతన రైతు పాసు పుస్తకము/టైటిల్ డీడ్‌ను కూడ రైతుకు అందజేస్తారు.
- వ్యవసాయయోగ్యమైన ప్రతి ఎకరా భూమికి (పండ్లతోట గాని, పూల తోట గాని) సదరు రైతు దారిద్ర్య రేఖతో (APL/BPL) సంబంధం లేకుండా 4000 రూపాయల చెక్‌ను వ్యవసాయ పెట్టుబడి మద్దతుగా విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులు, కూలీలు మరియు ఇతరత్రా వ్యవసాయ ఖర్చుల నిమిత్తం అందజేస్తారు.
- రెవిన్యూ శాఖ వారు చేసిన భూ ప్రక్షాళన రికార్డుల ఆధారంగా తయారుచేయబడిన 4,38,807 పట్టాదారుల జాబితా మరియు వారి భూ వివరాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.
- ఈ పథకము ద్వార పాసుపుస్తకములు మరియు చెక్కులు తేది:10-05-2018 నుండి 17-05-2018 వరకు పంపిణీ చేయబడుతుంది.
- ఎండల తీవ్రత దృష్ట్యా పంపిణీ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు నిర్ణయించబడినది.
- పంపిణీ కార్యక్రమం ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాల నందు గాని, గ్రామ పంచాయితీ కార్యాలయము నందు గాని మరి ఏ ప్రభుత్వ భవనాలలో అయినా జరుగుతుంది.
- చెక్కుల పంపిణి మరియు పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీకి అన్ని గ్రామాలలో నిర్వహించుటకు పకడ్బందీగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మొత్తం 224 బృందాలను నియమించడం జరిగినది.
- గ్రామాల వారీగా పంపిణీ తేదీలు, పంపిణి ప్రదేశ వివరాలు మరియు పంపిణీ అధికారుల వివరాలను సంబంధిత తహాశీల్దారు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు అతికించినారు.

కనకు రైతులు వాటిని ఉపయోగించుకొని అధికారులను వాటి ప్రకారం సంప్రదించగలరు.

- ROFR పట్టా కలిగిన భూములకు కూడా 4000/- రూపాయల పెట్టుబడి సహాయము అందించబడును.
- ఏ బ్యాంకులు ఏ ఏ గ్రామాల చెక్కులను ఏ ఏ తేదిలలో పంచుతారో మొదలగు వివరాలు సంబంధిత తహాశీల్దారు ద్వార పొందవచ్చు.
- ఒక బృందం (Team) ఒక రోజుకు కనీసం 300 రైతులకు పాస్ పుస్తకాలను మరియు చెక్కులను పంపిణీ చేయవలసినదిగా ఆదేశించనైనది.
- నల్లగొండ జిల్లాకు సంబంధించి 6 బ్యాంకులు ( SBI, Andhra Bank, APGVB, Syndicate, Canara and Corporation Bank ) ఏ బ్యాంక్‌లోనైన చెక్కులు మార్చుకొని రైతు నగదు పొందవచ్చు.
- రైతులకు పంపిణీ చేసే చెక్కులను ప్రభుత్వం బ్యాంక్‌ల ద్వార ప్రత్యేకముగా రూపొందించడం జరిగినది. వీటిని "**ఆర్డర్ చెక్కులు**" అని అంటారు. వీటిని రైతు బ్యాంక్ ఖాతాతో సంబంధం లేకుండా తెలంగాణా రాష్ట్రములోని ఏ బ్యాంక్ బ్రాంచి నుండి అయిన డబ్బుని తీసుకోవడానికి వీలుగా రూపొందించడం జరిగినది. ఉదాహరణకు SBI (ఎస్.బి.ఐ) జారీ చేసిన ORDER Cheque కు SBI కు చెందిన ఏ బ్రాంచ్ లో నైన డబ్బులు తీసుకొనవచ్చును. చెక్కుల పంపిణీ సమయములో పోలీసు శాఖవారు అప్రమత్తముగా ఉండి, రైతు డబ్బు తీసుకొనేవరకు సహకారాన్ని అందచేయవలసి ఉంటుంది.
- ఎటువంటి ప్రభుత్వ/ప్రైవేటు వివాదాలు గాని, కోర్టు వివాదాలు గాని, విస్తీర్ణ వివాదాలు గాని లేని అన్ని వ్యవసాయ భూములను PART-A గా గుర్తించి, మొదట విడతగా పట్టాదారు పాసుపుస్తకములు జారీచేయుటకు నిర్ణయించనైనది. కోర్టు కేసులు ఉన్న భూములు, ప్రభుత్వ భూమిపై కొనుగోలు చేసి ఆక్రమణలో ఉన్న భూములు, సాదాబైనామా ద్వార ఆక్రమణలో ఉన్న రైతుల భూములు, శివాయిజమేదారుల భూములు మరియు చట్టవిరుద్ధంగా అసైన్‌చేయబడిన ప్రభుత్వ భూములను సంబంధిత రైతులను PART- B లో ఉంచనైనది. సదరు సమస్యలను పరిష్కరించిన తర్వాత ఆ ఖాతాదారులకు చెక్కులు/పట్టాదారు పాసుపుస్తకాలను తదుపరి విడతలో అందచేయబడును కావున పార్ట్-బి లో వున్న రైతులు ఆందోళన చెందనవసరం లేదు.
- వ్యవసాయేతర భూములకు (రోడ్డులు, ఇండ్లు, మిల్లులు, ప్రాజెక్టు, కట్టడాలు, ఇతరత్రా వాటిపై పాసుపుస్తకములు కానీ చెక్కులు కానీ జారీ చేయబడవు.
- ఒక రెవిన్యూ గ్రామంలో ఒక రోజు పాసుపుస్తకము/చెక్కుల పంపిణి జరుగబడును.
- పట్టాదారులే స్వయముగా చెక్కులను తమ ఆధార్ కార్డును చూపించి తీసుకొనవలెను. చెక్కులను ఇతరులకు ఇవ్వబడదు. ఏదైన కారణం చేత చెక్కులను/పట్టాదారు పాసుపుస్తకాలను తీసుకొననియెడల ఆ చెక్కులను/పాసుపుస్తకాలను సంబంధిత వ్యవసాయ అధికారి/తహాశీల్దారుల దగ్గర భద్రపరచబడును.
- ఏదేని రైతు తనకు అన్ని విధాలుగా అర్హత ఉండి పాసుపుస్తకాన్ని గాని చెక్‌ను గాని పొందని యెడల సంబంధిత తహాశీల్దారుకు మరియు ఆగ్రామానికి వచ్చిన ఫిర్యాదుల అధికారికి గాని చెప్పి నమోదు చేయించుకోవాలి. లేని యెడల జిల్లా టోల్ ఫ్రీ నెంబరు **18004251442** కు ఫిర్యాదు చేయవచ్చు.
- ఎవరైన రైతులు వారికి వస్తున్న పెట్టుబడి సాయాన్ని స్వచ్ఛందంగా వదులుకున్న (GIVE IT UP) సందర్భములో వారి నుండి ధృవీకరణ తీసుకొని చెక్కుల మొత్తాని రాష్ట్ర సమన్వయ సమితి ఖాతాకి జమచేయబడును. అట్టి మొత్తమును రైతు సంక్షేమ కార్యక్రమములకు వినియోగించబడును.

**జిల్లా కలెక్టర్**
**నల్లగొండ**

Parthasarathi Graphics.Nlg. 9440102156